విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

రాజకీయాల్లో మచ్చలేని మకుటం " మేకపాటి "

మేకపాటి గౌతమ్ రెడ్డి విగ్రహావిష్కరణ సభలో మంత్రి కాకాని ప్రభృతుల ప్రశంసలు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : దివంగత మేకపాటి 52వ జయంతి సందర్భంగా స్మృత్యం జలి పలికిన అభిమానులు. రాజకీయాల్లో ఉండి గౌతమ్ వేలెత్తి చూపకుండా చివరి శ్వాస వరకు దర్జాగా జీవించారని, గుంబణంగా గుండె ధైర్యంతో ఉండే సీఎం.గౌతమ్‌ని కోల్పో యిన రోజు ఎంతో బాధపడడం చూసాను అని మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం నెల్లూరు నగరంలో డైకాస్ రోడ్ సెంటర్లో ఏర్పాటుచేసిన గౌతమ్ రెడ్డి విగ్రహాన్ని మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మేకపాటి గౌతమ్ సంగం బారేజ్, వ్యవసాయ విశ్వావిద్యాలయం రూపంలో చిరస్థాయిగా జిల్లా ప్రజల గుండెల్లో నిలిచిపోతారని తెలిపారు. మేకపాటి గౌతమ్ లాగే మేకపాటి విక్రమ్ కూడా విభిన్న శైలి, మనస్తత్వం, పని తీరు అన్న లాగే నిశబ్దం, ప్రచారం తక్కువ పని ఎక్కువగా ఉండడం రాజకీయాల్లో అరుదు అని కాకాని గోవర్ధన్ రెడ్డి అన్నారు. నెలలోపే విగ్రహ ఆవిష్కరణకు సహకరించిన ప్రతిఒక్కరికి ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. మేకపాటి కుటుంబ ప్రతిష్టను గౌతమ్ అన్న మరింత పెంచారు రాజకీయాల్లో అన్న ఆశలు ఆశయాలు చాలా నిస్వార్థమైనవి అన్న ప్రజలకు మాట ఆలస్యం కాకూడదనే ఏడిఎఫ్ స్థాపించి ఆత్మ కూరు బస్టాండ్ నిర్మించాం ఆత్మకూరు ఎంఎస్ఎంఈ పార్కులో త్వరలో 10 పరిశ్రమలు ఏర్పాటు చేసేలా సీఎం హామీ జగన్మోహన్ రెడ్డి హామీ ఇచ్చారని మేకపాటి విక్రం రెడ్డి అన్నారు. ప్రతి కార్యక్రమంలో తాను వెనకుండి నన్ను ముందుండి నడిపించిన నిగర్వి మేకపాటి గౌతమ్ అన్న అని మాజీ మంత్రి నెల్లూరు నగరఎమ్మెల్యే అనిల్ యాదవ్ తెలిపారు. క్రమశిక్షణ, మంచి పెంపకంతో మర్యాదగా నడుచుకునే కుటుంబం మేకపాటి కుటుంబం అని గూడూరు శాసనసభ్యులువరప్రసాద్ అన్నారు. మేకపాటి గౌతమ్‌తో అనుబంధం అమూల్యం, ఆయన లేకపోవడం సూళ్లూరుపేటకి లోటు అని సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మాట్లాడారు. నా నియోజకవర్గంలోని రామాయపట్నం పోర్ట్ అభివృద్ధికి దివంగత నేత గౌతమ్ రెడ్డి ఎంతో కృషి చేశారన్నారు. పని పూర్తవడం మినహా పబ్లిసిటీ, క్రెడిట్కోరు కొని గొప్ప మనసు గౌతంరెడ్డిదని ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి తెలిపారు. కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రిగా రాష్ట్రానికి, జిల్లాకు ఎన్నో పరిశ్రమలు తీసుకువచ్చిన ఘనత గౌతమ్ రెడ్డిదన్నారు. శాసనమండలి సభ్యులు పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ యువతకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ఎన్నో జాబ్ మేళాలు నిర్వహించి ఎంతో మంది నిరుద్యోగులకు మేకపాటి గౌతమ్ రెడ్డి ఉద్యోగ అవకాశాలు కల్పించారని తెలిపారు. అలాగే మేకపాటి గౌతమ్ రెడ్డి.. సోదరుడిగా విక్రమ్ రెడ్డి. ఆత్మకూరు నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ గౌతమ్ రెడ్డి ఆశయ సాధన దిశగా అడుగులు వేస్తున్నారని అన్నాడు. ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంటు సభ్యులు మేకపాటి గౌతంరెడ్డి తండ్రి మేకపాటి రాజమొహన్ రెడ్డి, ఉదయగిరి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మేకపాటి రాజగోపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ బల్లి కల్యాణ చక్రవర్తి, జిల్లా పరిషత్ ఛైర్మన్ ఆనం అరుణమ్మ, నెల్లూరు నగర మేయర్ స్రవంతి, డిప్యూటీ మేయర్ రూపు కుమార్ యాదవ్, ఆత్మకూరు మున్సిపల్ ఛైర్మన్ వెంకట రమణమ్మ, ఆత్మకూరు నియోజకవర్గ మండల స్థాయి నాయకులు, ప్రజలు. మేకపాటి అభిమానులు కుటుంబ సభ్యులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

సామాన్యులకు న్యాయం చేసేందుకు ముందుకు రావాలి

మంత్రి కాకాని, ఎంపీ వేమిరెడ్డి ఉద్బోధ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి నెల్లూరు జిల్లా వైసీపీ లీగల్ సెల్ సభ్యుల సదస్సుకు హాజరయ్యారు. నెల్లూరు సిటీ లోని అనిల్ గార్డెన్స్‌లో నిర్వహించిన ఈ సమావేశంలో మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం వైఎస్ రాజశేఖర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. అనంతరం మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలు మాట్లాడుతూ.జిల్లా వైసీపీ లీగల్ సెల్ విభాగంతో జరిగిన ఈ సమావేశంలో భాగమైనందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.మనోహర్ రెడ్డి కార్యక్రమాలను ఉద్ధృతం చేస్తూ మా పార్టీ ప్రజలకు మంచి సేవలు అందిస్తున్నారన్నారు. ఆయనతోపాటు జోనల్ ఇన్‌ఛార్జి రోజారెడ్డి, ఇతర సభ్యులు ముఖ్యపాత్ర పోషిస్తున్నారని చెప్పారు. వైఎస్ఆర్ లా నేస్తం పథకం ద్వారా ప్రతి జూనియర్ న్యాయవాదులు నెలకు 5 వేల స్టైఫండ్ పొందుతున్నారని చెప్పారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలపై ఎవరైనా కుట్రలకు పాల్పడితే వాటిని తిప్పికొట్టేలా సమర్థవంతంగా పని చేయాలన్నారు. పార్టీలో పై స్థాయి నాయకుల నుండి ఎమ్మెల్యేల వరకు న్యాయ సేవలు అందాలని ఆయన కోరారు. న్యాయ సహాయం మన పార్టీ సానుభూతిపరులకే కాదని, సామాన్య ప్రజలకు కూడా అందించాలని ఆయన ఆకాంక్షించారు. పట్టణ ఓటింగ్ శాతం తగ్గిపోతుందని, దాన్ని పెంచేందుకు తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. చదువుకున్న వ్యక్తులుగా మనం ఎన్నికల్లో కీలకంగా పనిచేసి ప్రతి ఒక్కరూ ఓటు వేసేలా చూడాలన్నారు. వచ్చే ఎన్నికల్లో తాను ఎంపీగా పోటీ చేస్తున్నానని, మీ అందరి మద్దతు కావాలని కోరారు. కాకాణి గోవర్ధన్‌రెడ్డిని మళ్లీ సర్వేపల్లి ఎమ్మెల్యేగా చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆయన పునరుద్ఘాటించారు. ప్రతి ఒక్కరూ కలిసి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. కార్యక్రమంలో జడ్పీ ఛైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, టీటీడీ ఢిల్లీ స్థానిక సలహా మండలి ఛైర్‌పర్సన్ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ,లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.మరోహర్‌రెడ్డి, జోనల్ ఛైర్‌పర్సన్ రోజారెడ్డి, లోకల్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఉమా మహేశ్వర్, సన్నపురెడ్డి పెంచలరెడ్డి, ఇతర ముఖ్య నాయకులు, న్యాయవాదులు, జూనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

సెయిల్ థర్మల్ విద్యుత్ ప్రాజెక్టు స్థానికుల సమస్యలు పరిష్కరిస్తాం

విశాలాంధ్ర-ముత్తుకూరు : సెయిల్ థర్మల్ విద్యుత్ ప్రాజెక్ట్ లో రెండవ రోజు ఆందోళన జరగడంతో యాజమాన్యం దిగివచ్చి స్థానికుల సమస్యలను పరిష్కరిస్తామని చెప్పడంతో ఆందోళన నిర్మించారు. నేలటూరు వద్ద ఉన్న సెయిల్ థర్మల్ విద్యుత్ ప్రాజెక్టు వద్ద స్థానికులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలంటూ స్థానిక వైసీపీ నాయకులు స్వీపారెడ్డి జానకి రామిరెడ్డి ఆధ్వర్యంలో ప్రాజెక్టు ఎదుట గురువారం కూడా స్థానికులు ఆందోళన నిర్వహించారు. ఉదయం 6 గంటల నుండే స్థానికులు ప్రాజెక్ట్ వద్దకు చేరుకొని ఎవరిని విధులకు హాజరుకు వెళ్ళనీయకుండా ప్రాజెక్టు వద్ద బైఠాయించారు. వైసిపి మండల కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి ఆందోళన వద్దకు వచ్చి యాజమాన్యంతో చర్చలు జరిపారు. దీంతో ప్రాజెక్టు అధికారులు ఆందోళన కారుల వద్దకు వచ్చి అర్హత కలిగిన వారు దరఖాస్తులను ఇవ్వాలని దశలవారీగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, అలాగే కాంట్రాక్టు పనులను కూడా స్థానికులు ఇవ్వడం జరుగుతుందని చెప్పడంతో వారు ఆందోళన నిర్మించారు. అనంతరం జానకిరామిరెడ్డి మాట్లాడుతూ స్థానికులు తమ ఉపాధి, ఉద్యోగ అవసరాల కోసం ఆందోళన చేసినందుని యాజమాన్యం దిగివచ్చి తమ డిమాండ్లను ఒప్పుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. అలాగే ఆందోళనకు సహకరించిన వారందరికీ ఆయన ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులు స్వీపారెడ్డి రామ్మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ బసవంగారి ఈశ్వరయ్య, శ్రీనివాసులు, చీగిరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమంలో బాబు షూరిటీ..భవిష్యత్ గ్యారెంటీ

ముమ్మరంగా ఇన్చార్జి ఇంటూరి నాగేశ్వరరావు పర్యటన.

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు పట్టణంలోని 17 వ వార్డు బంగారమ్మ గుడి ప్రాంతంలో, బాబు షూరిటీ - భవిష్యత్తుకుగ్యారెంటీ కార్యక్రమం ముమ్మరంగా సాగింది. ఈ కార్యక్రమంలో న్న నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు చంద్రబాబు నాయుడు ప్రకటించిన మినీ మేనిఫెస్టో లోని అంశాలను స్థానికులకు వివరించారు. ఆయా పథకాల వల్ల ఒక్కొక్క కుటుంబానికి ఎంత లబ్ది చేకూరుతుందో అంకెలతో సహా వివరించిన నాగేశ్వరరావు వైసిపి పరిపాలనలో అన్ని విధాలుగా నష్టపోయిన రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెట్టాలంటే, చంద్రబాబు నాయుడు తిరిగి ముఖ్యమంత్రి కావాల్సిందేనని నాగేశ్వరరావు అన్నారు. రాబోయే ఎన్నికల్లో అందరూ తెలుగుదేశం పార్టీకి అండగా నిలిచి, జగన్మోహన్ రెడ్డిని గద్దె దింపాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు స్థానికుల సమస్యలు తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి భరోసా ఇస్తూ, ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, వార్డు అధ్యక్షుడు దివి శ్రీనివాసులు, నాయకులు ముట్టే రామారావు, రావి వెంకటేశ్వర్లు, అత్తంటి మాధవ, అత్తంటి మాల్యాద్రి, దివి వెంకటేశ్వర్లు, నల్లూరి సింగయ్య, అమర రామలింగయ్య, జంపాల శ్రీకాంత్, కాకుమాని శ్రీనివాసులు, కాకుమాని ఆంజనేయులు, బెల్లం వెంకటేశ్వర్లు, తొట్టెంపూడి సుబ్బారావు, తొట్టెంపూడి వెంకటేశ్వర్లు, మణిశంకర్, మలినేని శీను, రావి జాలయ్య, ఉన్నం కృష్ణమోహన్, గంటా శ్రీకాంత్, చిడిపోతు కోటేశ్వరరావు, ఆముదాలపల్లి శ్రీనివాసులు, చేకూరి వీరాస్వామి, పిడికిటి రఘు, కాకుమాని మాల్యాద్రి, నాయకులు చదలవాడ కొండయ్య, చిలకపాటి మధుబాబు, వడ్డెళ్ళ రవిచంద్ర, షేక్ మున్నా, చుండూరు శ్రీనివాసులు, నగర జయకృష్ణ, సయ్యద్ జియావుద్దీన్, మచ్చా మనోహర్, షేక్ కరిముల్లా, గుమ్మడి బ్రహ్మయ్య, తొట్టెంపూడి అశ్విని సుధారాణి, నాయకులు పాల్గొన్నారు

రాష్ట్రస్థాయి పోటీలకు కరేడు విద్యార్థులు

విశాలాంధ్ర - ఉలవపాడు : మండలంలోని కరేడు పివి ఎస్ ఎస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎనిమిది మంది విద్యార్థులు రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ అండర్ 19 బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. శ్రీనివాసులు తెలియజేశారు. ఈనెల 4వ తేదీ నుండి 6వ తేదీ వరకు నెల్లూరు జిల్లా ఆత్మకూరులో జరుగు స్కూల్ గేమ్స్ అండర్ 19 బాలికల రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు పాఠశాలలో పదో తరగతి చదువుతున్న చౌటూరి అమృత, చిట్టా నాగజ్యోతి, పోకూరి లక్ష్మీ శ్రీజ, పెల్లేటి పోలమ్మ, పిన్నా షణ్ముఖ ప్రియా, 9వ తరగతి చదువుతున్న దారా తనుశ్రీ, గోల్లపోతు శ్రీలత మరియు 8వ తరగతి చదువుతున్న దొడ్ల యోషితా రెడ్డి ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఓగుబోయిన శ్రీనివాసులు చెప్పారు. వీరు గత నెలలో ఒంగోలు ఏబిఎన్ కాలేజీలో జరిగిన ప్రకాశం జిల్లా జట్ల ఎంపిక పోటీల్లో పాల్గొని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. వీరిని గురువారం పాఠశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ శ్రీ బొడ్డు శ్రీధర్ రెడ్డి ప్రధానోపాధ్యాయులు పి శ్రీనివాసులు, ఇంచార్జ్ ఉపాధ్యాయులు రామిశెట్టి శ్రీనివాసరావు స్టాఫ్ సెక్రటరీ కే. కృష్ణ, ఉపాధ్యాయ సిబ్బంది, స్కూల్ గేమ్స్ సెక్రటరీ ఆదినారాయణ,గ్రామస్తులు అభినందించారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా బాలికల జట్టుకు 4000రూ!!లు విలువ గల క్రీడా దుస్తులు బహుకరించిన దేగల కాశి బాబు (హైదరాబాద్)కు కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రజా రక్షణ భేరి సభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర- కందుకూరు రూరల్ : కందుకూరు సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ప్రజా రక్షణ బేరి వాల్ పోస్టర్‌ను సిపిఎం నాయకులు ఎస్‌ఏ గౌస్, డి రామ్మూర్తి ఎస్.కె మున్వర్ సుల్తానా, ఎస్.కె మల్లిక ఎం పద్మ డి ఎం రాయుడు ఆవిష్కరించారు సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్‌ఏ గౌస్ మాట్లాడుతూ సిపిఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో లౌకికవాదం ప్రజాస్వామ్య పరిరక్షణ అసమానతలు లేని అభివృద్ధి కోసం బస్సు యాత్ర జరుగుతుందన్నారు. ఈ బస్సు యాత్ర కందుకూరు పట్టణానికి నవంబర్ 6 తేదీన సోమవారం సాయంత్రం ఐదు గంటలకు కందుకూరు అంబేద్కర్ బొమ్మ వద్దకు వస్తుందన్నారు. అంబేద్కర్ బొమ్మ వద్దబహిరంగ సభ ఉంటుందని ఈ సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే గఫూర్, ఉమామహేశ్వర రావు, రమాదేవి ప్రభాకర్ రెడ్డి పాల్గొంటారని తెలిపారు. ఈ బహిరంగ సభలో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని మేధా వులు వామపక్షవాదులు మీ సూచనలు సలహాలు తెలియజేయాలని స్థానిక సమస్యలు తెలియజేయాలని కోరారు .

ఆరోగ్యాన్ని మించిన ఐశ్వర్యం లేదు..?

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం స్థానిక కోటు వారి స్ట్రీట్ 1 పరిధికి సంబంధించిన క్యాంపు ను మున్సిపాలిటీ ఆఫీస్‌లో ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా జరిగిన సభలో జె సి యస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం మహత్తరమైనది బాధిత ప్రజల ముంగిటకు వైద్యం అందుబాటులోకి వచ్చింది ప్రతి ఒక్కరూ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకుని తగిన జాగ్రత్తలు తీసుకుంటే ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.మున్సిపల్ మేనేజర్ చంద్రమోహన్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా వైద్యం ప్రతి ఒక్కరికి అందుబాటులోకి వచ్చిందన్నారు.ఈసందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలు సూపర్ వైజర్ షకీలా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహారం ప్రాధాన్యత తెలియజేసే స్టాల్స్ ను పరిశీలించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ డియా రమేష్ హెల్త్ ఆఫీసర్ బషీర్ సచివాలయం అడ్మిన్ సెక్రటరీ పావని సచివాలయం కన్వీనర్లు గృహ సారథులు వాలంటీర్లు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో పునర్వైభవం దిశగా అడుగులు- కాంగ్రెస్ ఇంచార్జి చింతాల

విశాలాంధ్ర - కావలి : ఆంధ్రప్రదేశ్‌లో పునర్వైభవం దిశగా కాంగ్రెస్ పార్టీ అడుగులు వేస్తుందని, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం దిశగా దూసుకెళ్తుందని, కేంద్రంలో ఈ సారి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడం తథ్యమని కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీనియర్ న్యాయవాది చింతాల వెంకట్రావు తెలిపారు. గురువారం వివిధ మండలాల నాయకులకు స్థానిక పార్టీ కార్యాలయంలో ఓటరు డ్రాఫ్ట్ జాబితాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తున్న వేళ కాంగ్రెస్ పార్టీ ఈ సారీ భారీ విజయం సాధించేందుకు, రాష్ట్రంలో ప్రధాన పార్టీలకు గట్టి పోటీ ఇచ్చే దిశగా అడుగులు ముందుకు వేస్తుందని తెలిపారు. దీనిలో భాగంగా కావలి నియోజకవర్గంలోని అన్ని మండలాలకు అధ్యక్షులను పెట్టడం జరిగిందని అన్నారు. కావలి రూరల్ మండలం, దగదర్తి మండలం, అల్లూరు మండలం కు సంభందించి ఓటర్ల లిస్టులను మండల నాయకులకు అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కబడ్డీ పోటీల్లో రాణించిన డిబిఎస్ విద్యార్థిని

విశాలాంధ్ర- కావలి : యూనివర్సిటీ స్థాయి కబడ్డీ పోటీల్లో డి.బి.ఎస్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థిని జి.అఖిల ఉత్తమ ప్రదర్శన కనబరచి కళాశాలకు గుర్తింపు తీసుకొని వచ్చింది. ఈ సందర్భంగా గురు వారం కళాశాలలో జరిగిన అభి నందన కార్యక్రమంలో కరస్పాం డెంట్ దామిశెట్టి సుధీర్ నాయుడు, సిబ్బంది ఆమెను అభినందించారు. ఈ సందర్భంగా సుధీర్ నాయుడు మాట్లాడుతూ ఆటలు ఆత్మ స్థైర్యాన్ని పెంచుతాయన్నారు. తిరుపతిలోని శ్రీరామ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన యూనివర్సిటీ స్థాయి కబడ్డీ పోటీలలో అఖిల మంచి ఆట తీరును ప్రదర్శించి యూనివర్సిటీ స్థాయి క్రీడల్లో డి.బి.ఎస్. కీర్తి పతాకం ఎగరవేయటం గర్వించ దగ్గ విషయమని తెలిపి, ఆమెను ప్రత్యేకంగా అభినందించారు. ఆమెను జాతీయ స్థాయి క్రీడల్లో రాణించే విధంగా తీర్చిదిద్దామని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.వి. రావు మాట్లాడుతూ అన్ని రంగాలలో విద్యార్థినిలు ముందంజలో ఉన్నారని, ఆటల్లోనూ అద్భుతంగా రాణిస్తున్న తమ కళాశాల విద్యార్థిని జి. అఖిలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఏవో జి.రమేష్ బాబు, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ దాసరి శివసాగర్ కుమార్, డిప్లమా ఫిజికల్ డైరెక్టర్ బి. రాంబాబు, అన్ని విభాగ అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన వైసిపి రూరల్ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు రూరల్ నియోజకవర్గం, సౌత్ మోపూరు గ్రామానికి చెందిన గుంజి రవి, వారి మిత్రబృందం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమక్షంలో తెలుదేశం పార్టీలో చేరారు. వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీలో నేను రెండుసార్లు ఎమ్మెల్యేగా పోటీచేసినప్పుడు నా గెలుపు కోసం గుంజి రవి చురుకుగా పనిచేసారన్నారు. నిండు మనసుతో తెలుగుదేశం పార్టీలో చేరినందుకు సాదరంగా స్వాగతం పలుకుతున్నామన్నారు. స్థానిక శాసనసభ్యుడిగా ఈ కష్టకాలంలో నాకు అండగా ఉండేందుకు ముందుకు వస్తున్న ప్రతి కార్యకర్తని గుండెల్లో పెట్టుకొని చూసుకుంటామన్నారు. ఈ రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా తెలుదేశం, జనసేన కూటమి ఘన విజయం ఖాయం. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వడం ఖాయం అని శాసనసభ్యులుకోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుదేశం పార్టీ మండల కన్వీనర్ పముజుల ప్రదీప్, టీడీపీ నాయకులు రాపూరు శేఖర్, తెలుగుదేశం పార్టీ సౌత్ మోపూరు గ్రామ అధ్యక్షులు తుళ్లూరు రామయ్య, ఆలకుంట శీను, రాపూరు కాళయ్య, భాగం శ్రీనివాసులు, చల్లా లక్ష్మయ్య, గుంజి సునీల్, ఆలకుంట మోహన్, అచ్చి రోహిత్, చల్లా చిన్నయ్య, గుంజి విజయ్, బండి వేణు, మల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

బాబుకు బెయిల్ వచ్చిందని.. అయ్యప్ప మాల ధారణ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: మాజీ ముఖ్యమంత్రి టిడిపి అధినేత చంద్రబాబు నాయుడును వైసీపీ ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేసి జైల్లో పెట్టినప్పటికీ.. చివరికి న్యాయమే గెలిచిందని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి అన్నారు. బాబుకు బెయిల్ వస్తే అయ్యప్ప మాల ధరిస్తామని మొక్కుకున్న రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి నవీన్, అతనితో పాటు మరో 40 మంది మాల ధారణకు కోటంరెడ్డి హాజరయ్యారు. అంతకుముందు 53వ డివిజన్లో పార్టీ ఆఫీసును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ కోట్ల మంది తెలుగు ప్రజల ప్రార్థనలు ఫలించాయని.. దేవదేవుడు వెంకటేశ్వర స్వామి మా మొర ఆలకించి చంద్రబాబుకు బెయిల్ వచ్చేలా దీవించారని కోటంరెడ్డి అన్నారు.. నవీన్ ఆధ్వర్యంలో 40 మంది అయ్యప్ప మాలధారణ ధరించడం ఆనందదాయకం.. వచ్చే ఏడాది లోపు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.. చంద్రబాబు నాయుడిని అక్రమంగా అరెస్టు చేశారని రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ భావిస్తున్నారని.. యావత్ ప్రపంచం మొత్తం చంద్రబాబు బయటికి రావాలని కోరుతుందని కోటంరెడ్డి అన్నారు.. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే జగన్ జైలుకెళ్లడం తథ్యమని కోటంరెడ్డి జోష్యం చెప్పారు. కోటంరెడ్డి తో పాటు క్లస్టర్ ఇంచార్జ్ షేక్ జహీర్, డివిజన్ అదేక్షులు సుధాకర్ రెడ్డి మరియు నాయకులు పాల్గొన్నారు.

నేలటూరు వాసి మంగుళూరులో మృతి

విశాలాంధ్ర-ముత్తుకూరు : మండలంలోని నేలటూరు పాలెం కు చెందిన మత్స్యకారుడు పోలయ్య 32 మంగళూరు కు ఉపాధి కొరకు వెళ్లి ప్రమాదపు శాత్తు ఫిషింగ్ హార్బర్ వద్ద సముద్రంలో పడి మృతి చెందాడని బంధువులు గురువారం తెలిపారు. బంధువుల కథనం మేరకు నేలటూరు పాలెంకు చెందిన సిహెచ్. పోలయ్య ఈ ప్రాంతంలో కాలుష్యం కారణంగా మత్స్య సంపద సక్రమంగా దొరకక పోవడంతో మంగుళూరు పోర్టుకు జీవనోపాధి కొరకు వెళ్లి అక్కడ మరబోట్లలో పనిచేసేవాడన్నారు. అక్టోబరు 30వ తేదీన నేలటూరు పాలెం నుండి బయలుదేరి మంగళవారం ఉదయానికల్లా మంగళూరు పోర్టుకు చేరుకున్నాడని తెలిపారు. అదే రోజు రాత్రి మంగళూరు ఫిషింగ్ ఆర్బర్లో లంగరు వేసి ఉన్న మర బోట్లలో ఒకదాని నుండి మరొక దానికి పైకి వెళ్లే క్రమంలో ప్రమాదవశాత్తు నీటిలో పడిపోయి చనిపోయాడన్నారు. అయితే మృతదేహం బుధవారం ఒడ్డుకు చేరడంతో అక్కడి పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక హాస్పిటల్ కి తరలించారనీ తెలిపారు. సంఘటన తెలిసిన వెంటనే సమీప బంధువులు మంగళూరుకు వెళ్లారని మృతదేహం సాయంత్రానికి కూడా రాలేదని వారు తెలిపారు. మృతునికి భార్య, కుమార్తె ఉన్నారు. సంఘటన తెలిసిన వెంటనే గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.

నరేంద్ర చిల్డ్రన్స్ హాస్పిటల్ ప్రారంభం

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని క్రిస్టియన్ పేటలో నూతనంగా ఏర్పాటు చేసిన నరేంద్ర చిల్డ్రన్స్ హాస్పిటల్‌ను టిడిపి నాయకులు, కావ్య కృష్ణారెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ దగ్గుమాటి వెంకట కృష్ణారెడ్డి గురువారం ప్రారంభించారు. పూజా కార్యక్రమంలో పాల్గొని, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. హాస్పిటల్‌లోని అన్ని విభాగాలను పరి శీలించి డాక్టర్ నరేంద్రను అభినందించారు. అనంతరం కృష్ణారెడ్డి మాట్లాడుతూ కావలి పట్టణంలో చిన్నపిల్లల కొరకు ఆధునిక వసతులతో హాస్పిటల్ ప్రారంభించడం అభినందనీయమన్నారు. మెరుగైన సేవలు అందిస్తూ మంచిపేరు తెచ్చుకోవాలని, ప్రజాభిమానం చూరగొనాలని ఆయన సూచించారు.

పలువురిని పరామర్శించిన ఎమ్మెల్యే



విశాలాంధ్ర - కావలి : రూరల్ మండలం తుమ్మలపెంట కు చెందిన వైయస్ఆర్ సీపీ నాయకులు కాటంగారి గోవిందు అనారోగ్య కారణంగా చనిపోగా, గురువారం కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే కావలి రూరల్ మండలం కొత్తసత్రం గ్రామంలోని వైయస్ఆర్ సీపీ నాయకుడు పామంజి శేషయ్య అనారోగ్య కారణంగా చనిపోవడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు. వారికి నివాళులు అర్పించారు.

శ్రీ సాయి చారిటబుల్ ట్రస్ట్ కు మూడు కుట్టు మిషన్ల వితరణ

విశాలాంధ్ర - కావలి : ప్రవాస భారతీయుల సహకారంతో కావలి పట్టణంలోని శ్రీ సాయి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కుట్టు శిక్షణ కేంద్రానికి గురువారం మూడు కుట్టు మిషన్లను దాతలు అందించారు. శిక్షణ కార్యక్రమాలకు అండగా తమ వంతుగా అమెరికాలో వుంటున్న కేతు శశికాంత్, కేతు లత శిక్షణా కేంద్రానికి అవసరమయిన మూడు కుట్టు మిషన్లు పంపడం జరిగింది. గత కొన్ని సంవత్సరాలుగా కావలి లో మహిళల కు స్వయం ఉపాధి కల్పించడమే లక్ష్యంగా వారికి వృత్తి పరంగా నైపుణ్యం కల్పించే ప్రయత్నం చేస్తున్న శ్రీ సాయి ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పొన్నగంటి మాధవి కి తమ వంతు సహకారం ఇచ్చే క్రమంలో ఈ మిషన్ లను వారు పంపిణీ చేశారు. దూర ప్రాంతాల్లో ఉన్నప్పటికీ కావలి లోని పేద, మధ్య తరగతి మహిళలకు అండగా ఉండటానికి కుట్టు మిషన్ లు అందచేయడం పట్ల ట్రస్ట్ ప్రతినిధులు అభినందనలు తెలియజేశారు.

6న స్వర్ణకారుల నిరసన బంద్

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ :స్వర్ణకారులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికై, ఈనెల 6వ తేదీన నిరసన బంద్ ను శాంతియుతంగా స్వర్ణకారులందరూ పాటించాలని, నెల్లూరు నగర స్వర్ణకారుడు ఆర్కాట్ కుమార్ కోరారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. స్వర్ణకార వృత్తిని నమ్ముకొని, స్వర్ణకారులు జీవనం సాగిస్తున్నారని తెలిపారు. నగరంలో ఏళ్ల తరబడి వేల సంఖ్యలో స్వర్ణకారులు జీవిస్తున్నారని తెలిపారు. కాలానికి అనుగుణంగా ప్రస్తుతం స్వర్ణకారులకు ఉపాధి కరువై జీవనోపాధి కుంటుపడిందని తెలిపారు. దాంతో పలువురు స్వర్ణకారులు, స్వర్ణకార వృత్తిని వదిలి కూరగాయల మార్కెట్ లో మూటలు మోయడం, నెట్టుడు బండ్లు ద్వారా పండ్లు కూరగాయల అమ్ముకోవడం, ఆటో కార్మికులగా, పలు హొటల్ లలో, బట్టల దుకాణాలలో, వివిధ షాపింగ్ మాల్స్ లలో, ప్రొవిజన్ షాపులలో, వివిధ వృత్తుల్లోకి నెలవారి కూలీలకు వలసలు వెళుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన బెంగాలీ స్వర్ణకారులు, ఆభరణాల తయారీలో, తక్కువ శాతం (టచ్) లకు తీసుకోవడంతో స్థానిక స్వర్ణకారులకు స్వర్ణకార వృత్తి తగ్గిందని తెలిపారు. అటువంటి ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన బెంగాలీ స్వర్ణకారులకు ప్రాధాన్యత నిస్తూ ఆభరణాల తయారీ చేయించుకుంటూ, స్థానిక స్వర్ణకారులకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. నగర స్వర్ణకారులు అందరు ఏకమై సమస్యల పరిష్కార సాధనకై ఒకరోజు బంద్ శాంతియుతంగా నిర్వహించి నిరసన తెలపాలని కోరారు.

బీసీలను అణగదొక్కేందుకు వైసిపి కుట్ర

బీసీ సెల్ మండల అధ్యక్షులు చల్లగిరి ప్రసాద్ విమర్శ

విశాలాంధ్ర -మనుబోలు : రాష్ట్రవ్యాప్తంగా బీసీలను అనగదొక్కేందుకు వైసిపి ప్రభుత్వం కుట్ర చేస్తోందని మునుబోలు మండల బీసీ సెల్ నాయకులు విమర్శించారు. గురువారం టిడిపి కార్యాలయంలో మాజీ మంత్రి సోమిరెడ్డి ఆదేశాల మేరకు బీసీ సెల్ మండల అధ్యక్షులు చల్లగిరి ప్రసాద్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ నాయకుడు విజయ్ మాట్లాడుతూ మాజీ మంత్రి కొల్లు రవీంద్ర పైఅక్రమ కేసు ను తప్పుబట్టారు. మత్స్యకార కుటుంబంలో పుట్టిన మచ్చలేని వ్యక్తి కొల్లు రవీంద్ర అని అన్నారు. వైకాపా ప్రభుత్వం లో మద్యం ఏరులైపారుతుందని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వం బిసిలను అనదొక్కేప్రయత్నంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎందరో ప్రాణాలు కోల్పోయారన్నారు. రాబోయే రోజుల్లో బీసీ లందరూ ఏకతాటిపై వచ్చి వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. చంద్రబాబు ఆధారాలు లేకుండా కేసులో ఇరికించారని మరల మద్యం కేసు బనాయించాలని ఆవేదన వ్యక్తం చేశారు. మద్యలో దోపిడీకి పాల్పడుతుండేది వైసిపి ఎమ్మెల్యేలు మంత్రులని దుయ్యబట్టారు. మండల బీసీల అధ్యక్షులు చల్లగిరి ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో అన్యాయాలు అక్రమాలు వైసిపి పాలనలో పెరిగిపోయాయని విమర్శించారు. నాలుగున్నర ఏళ్లలో నాసిరక మద్యం తాగి ఎందరో మృత్యువాత పడ్డారని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో ప్రజలు వైకాపాకు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. నియోజకవర్గం స్థాయి నాయకుడు శివుడు రాజా గౌడ్, చలగల వెంకయ్య, సాని వెంకట రమణయ్య, ప్రతాప్ ,రమేష్ ,మడమనూరు ఉపసర్పంచ్ సుధీర్, తదితర వైసిపి నాయకులు పాల్గొన్నారు.

వర్క్ ఇన్స్పెక్టర్ మృతి

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్ :నెల్లూరు నగరపాలక సంస్థలో వర్క్ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తున్న సిద్దేశ్వర రావు గురువారం మృతి చెందారు. సిద్దే శ్వరరావు గత కొన్ని రోజులుగా కిడ్నీ వ్యాధితో బాధపడు తున్నారు. ఆరోగ్య విషమించి నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలో మరణించారు. ఆయన మృతదేహాన్ని నెల్లూరు మూలాపేట లోని తన స్వగ్రహానికి తరలించారు.. ఆయన మృతికి కార్పొరేషన్ అధికారులు, ఉద్యోగులు సంతాపం తెలిపారు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామీణ నీటి పారుదల సంస్థ :: నెల్లూరు విభాగం

షార్ట్ టెండరు ప్రకటన

టెండరు నోటీసు నెం. 01/ఇఇ/ఆర్‌బిసి/నెల్లూరు/2023-24 తేది: 02.11.2023

నెల్లూరు జిల్లా యందు 15.00 లక్షల అంచనా విలువ గల వివిధ గ్రాంట్స్ క్రింద మంజూరు అయిన 1 పనులు కొరకు సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి. టెండరు షెడ్యూలు దరఖాస్తు చివరి తేది 07.11.2023 టెండరు స్వీకరణకు చివరి తేది 10.11.2023 మ॥ 3.30 గంటల వరకు.

మిగతా వివరములకు కార్యాలయ పని వేళ యందు సంప్రదించవలసినదిగా కోరడమైనది.

సం//- కార్యనిర్వాహక ఇంజనీర్,

యువతకు ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా జాబ్‌మేళా

ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:స్వర్గీయ మేకపాటి గౌతమ్ రెడ్డి 52వ జయంతి సందర్భంగా ఆత్మకూరులోని ఆంధ్రా ఇంజనీరింగ్ కాలేజీలో గురువారం జాబ్ మేళా నిర్వహించారు. ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి మెగా జాబ్‌మేళాను ప్రారంభించారు. అనంతరం మేకపాటి మాట్లాడుతూ యువతకు ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా వెబ్ సైట్ రూపొంది స్తున్నామన్నారు. మెట్ట ప్రాంత యువతకు పెద్దఎత్తున ఉద్యోగాలివ్వాలన్నది గౌతమ్ అన్న కల అన్నారు. ప్రతి సంవత్సరం అన్న పుట్టినరోజున ఉద్యోగ మేళా తప్పక నిర్వహిస్తామని తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో ఇప్పటిదాకా 2 జాబ్ మేళాలు నిర్వహించి ఉపాధి అవకాశాలు అందించగలిగామన్నారు. దూరం,భారం అనేవి వదిలేసి కృషి చేస్తేనే విజయం సాధ్యమన్నారు. అవకాశం రావడం అంత సులభం కాదన్నారు...యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. 2 నెలలుగా క్షేత్రస్థాయిలో కసరత్తు చేసి జాబ్ మేళా నిర్వహిస్తున్నామని తెలిపారు. .ఫార్మా, ఫుడ్ ప్రాసెసింగ్, ఐటీ, నైపుణ్య రంగాలకు చెందిన 30 సంస్థలు జాబ్ మేళాలో భాగస్వామ్యమయ్యాయి. జాబ్ మేళా నిర్వహణపై ఫీడ్ బ్యాక్ తీసుకుని యువతకు ఎక్కడ ఇబ్బంది ఉందో గుర్తించి వారిని పరిశ్రమలకు తగినట్లు సన్నద్ధం చేస్తామన్నారు. 2 వేల ఉద్యోగాలిచ్చే జాబ్ మేళాను ఇంత పెద్ద స్థాయిలో నిర్వహించేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

జిల్లా స్థాయిలో జాబ్ మేళాలో నమోదైన యువత వివరాలన్నీ తీసుకున్నామని తెలిపారు. జాబ్ మేళా తర్వాత ఉద్యోగాలొచ్చినవారు. పాల్గొన్న వారిని గుర్తించి మరో అవకాశం ఇప్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. శిక్షణ అందించగలిగితే ఉద్యోగం సాధించే అవకాశాలున్న వారికి పరిశ్రమల ద్వారా నైపుణ్య శిక్షణ ఇప్పిస్తామని విక్రమ్ రెడ్డి తెలిపారు.

హత్య కేసును చేధించిన పోలీసులు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : పట్టణంలోని మాచవరం రోడ్డులో బిఆర్ పెట్రోల్ బంక్ వద్ద ఇటీవల జరిగిన దియా వెంకటేశ్వర్లు హత్య కేసును కందుకూరు పోలీసులు చేధించారు. స్థానిక డిఎస్పి కార్యాలయంలో డిఎస్పి రామచంద్ర ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిఎస్పి రామచంద్ర మాట్లాడుతూ హత్యకు గల కారణాలు అక్రమ సంబంధమేనని తెలిపారు. పట్టణంలోని కేసరగుంట కాలనీలో మృతుడు వెంకటేశ్వర్లు నివాసముంటున్న ఇంటి పక్కన నివాసముండే బాపట్ల సుబ్బారావు అనే వ్యక్తి తన భార్యకు వెంకటేశ్వర్లు తో ఉన్న అక్రమ సంబంధం పట్ల ఏర్పరచుకున్న పాత కక్షతోనే వెంకటేశ్వర్లు ను హత్య చేయడం జరిగిందని తెలిపారు. గతంలో తన భార్యతో అక్రమ సంబంధం ఉందన్న కారణంతో బాపట్ల సుబ్బారావు కందుకూరు నుండి ఉలవపాడు మండలం కరేడు గ్రామానికి వెళ్లడం జరిగిందని అన్నారు. అయితే గత నెల 28వ తేదీ అనుకోకుండా స్థానిక పామూరు బస్టాండ్ లో వెంకటేశ్వర్లు తో కలిసిన సుబ్బారావు పాత గొడవను మనసులో పెట్టుకుని ఎలాగైనా అతనిని ఏదో ఒకటి చేయాలనే దురుద్దేశంతో మద్యం సేవిద్దామని మాచవరం రోడ్డులోని బిఆర్ పెట్రోల్ బంకు వద్ద ఉన్న శివారు ప్రాంతానికి పిలుచుకొని వెళ్లి అక్కడ మద్యం సేవిస్తూ మాట మాట పెరిగి పక్కనే ఉన్న బండ రాయితో వెంకటేశ్వర్లు తలపై బండ రాయి తో మోదడంతో వెంకటేశ్వర్లు అక్కడికక్కడే మృతి చెందడం జరిగిందన్నారు. ఈ కేసు విషయంలో కందు కూరు సీఐ నఫీజ్ బాషా గుడ్లూరు సీఐ సుబ్బారావు ఎంతో చాకచక్యంతో సాంకేతిక పరిజ్ఞానం ఉపయో గించి నిందితుడు బాపట్ల సుబ్బారావు గా గుర్తించి అతని అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. అయితే మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మండలంలోని మహదేవపురం గ్రామానికి చెందిన కళ్యాణ్ విచారణ నిమిత్తం పోలీస్ స్టేషన్ తీసుకు రావడం జరిగిందని అయితే విచారణలో అతని తప్పేమీ లేదని తెలియడంతో అతనిని వదిలిపెట్టడం జరిగింద న్నారు. నిందితుడు బాపట్ల సుబ్బారావును కోర్టులో హాజరు పరిచి నెల్లూరు సబ్ జైలుకు రిమాండ్ నిమిత్తం పంపించామన్నారు. వెంకటేశ్వర్లు హత్య కేసును చేదించటంలో ప్రతిభను కనబరిచిన కందుకూరు సిఐ నఫీజ్ బాషా, గుడ్లూరు సీఐ సుబ్బారావు, పోలీస్ సిబ్బందిని డిఎస్పి రామచంద్ర అభినందించారు.

టీడీపీ అధికారంలోకి వస్తే మీ భవిష్యత్తుకు చంద్రబాబు గ్యారెంటీ

పేదలు, మహిళల అభివృద్ధికి అధిక ప్రాధాన్యం

జగన్ పాలనలో అంతా దోపిడీయే - ఇంటూరి నాగేశ్వరరావు

విశాలాంధ్ర - ఉలవపాడు : రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వమేనని, పార్టీ అధికారంలోకి రాగానే పేదలు, మహిళల అభివృద్దే ప్రధానంగా చంద్రబాబు నాయుడు పథకాలు అమలు చేస్తారని కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావుఅన్నారు. బాబుషూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని ఉలవపాడు మండలంలోని కరేడు పంచాయతీలో గల మర్రిచెట్టు సంఘం, అలగాయపాలెం గ్రామాల్లో గురువారం రాత్రి ఆయన నిర్వహించారు. చంద్రబాబు నాయుడు గారు ప్రకటించిన మినీ మేనిఫెస్టో లోని అంశాలను వివరిస్తూ కరపత్రాలు పంచారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ, చంద్రబాబు గారు ప్రకటించిన మినీ మేనిఫెస్టోలో 6 పథకాలు అత్యద్భుతంగా ఉన్నాయని, ప్రధానంగా మహిళలు, యువకులు, రైతులు, బీసీల కోసం ముందు చూపుతో పథకాలకు రూపకల్పన చేశారని తెలిపారు. చంద్రబాబు గారు ముఖ్యమంత్రి కాగానే పథకాలను కచ్చితంగా అమలు చేస్తారని చెప్పారు. గతంలో ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని ఎంతో ముందుకు తీసుకువెళ్తే, తర్వాత వచ్చిన జగన్మోహన్ రెడ్డి పాతికేళ్ల వెనక్కు నడిపించారని విమర్శించారు. వైసిపి పాలనలో దోపిడీ తప్ప ఏముందని ప్రశ్నించారు. కందుకూరు నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల కోసం జగన్ హామీ ఇచ్చి 15 నెలలు గడిచినా ఇంతవరకు ఒక్క పైసా విడుదల కాలేదని, స్థానిక ఎమ్మెల్యే దాని గురించి ఏమి సమాధానం చెబుతారని నాగేశ్వరరావు ప్రశ్నించారు. ఎమ్మెల్యే వెనుకున్న నేతలే ఇసుక, మట్టి దోచుకుంటూ లక్షలు సంపాదిస్తుంటే, ఎమ్మెల్యే మాత్రం... న్యాయం, నీతి అంటూ వేదాలు వల్లిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఏ ఊరికి వెళ్ళినా వైసిపి నేతల అక్రమాల గురించి కథలు చెబుతారని, సర్వం దోచుకుంటున్న ఆ పార్టీకి మరోసారి ఎందుకు ఓటు వేయాలో ప్రజలు ఆలోచించుకోవాలని నాగేశ్వరరావు సూచించారు. కరేడు పంచాయతీలో చెరువుల అభివృద్ధి పేరుతో దోచుకోవడం, ఆక్వా కంపెనీలను బెదిరించి వసూళ్లు చేయడం, ప్రతిపక్ష నేతలపై కేసులు పెట్టి బెదిరించటం దారుణమన్నారు. ప్రజలు ఇవన్నీ గమనిస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో వైసీపీ పార్టీకి బుద్ధి చెబుతారని నాగేశ్వరావు అన్నారు. కేవలం తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్ర భవిష్యత్తు, బిడ్డల భవిష్యత్తు బాగుంటుందన్నారు. చంద్రబాబు పరిపాలనను, జగన్ మోహన్ రెడ్డి పరిపాలన బేరీజు వేసుకొని ప్రజలు రాబోయే ఎన్నికల్లో ఓటు వేయాలని నాగేశ్వరరావు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు యాకసిరి హనుమాయమ్మ, లక్ష్మయ్య, శివ నారాయణ, బాలమురళి, పోలుబోయిన శ్రీనివాసులు, వాయల జాలమ్మ, మెట్టా శ్రీనివాసరెడ్డి, అమ్మనబ్రోలు మాధవ, రాచగర్ల శివ, అంచపోగు వాసు, రావినూతల నరసింహం, బాపనపల్లి పవన్ కుమార్, దామతోటి కొండయ్య, అమ్మనబ్రోలు శ్రీను, పుల్లా వెంకటరెడ్డి, గొత్తుల జనార్ధన్, శ్రీహరి, నగళ హరిబాబు, యాదగిరి ప్రసాదు,గద్దల యోహాన్, వాయిల బాబు, సయ్యద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

రోడ్లపై పశువులు సంచరిస్తే యజమానులకు జరిమాన - కమిషనర్ వికాస్ మర్మత్

విశాలాంధ్ర-నెల్లూరు కార్పొరేషన్ : రోడ్లపై విచ్చల విడిగా తిరుగుతున్న పశువులు ట్రాఫిక్ అంతరాయాలకు, రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్నాయని, వాటిని నియంత్రించకపోతే యజమానులకు భారీ జరిమానాలు విధిస్తామని నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ హెచ్చరించారు. పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక బట్వాడి పాలెం, వాకర్స్ రోడ్, మన్సూర్ నగర్, పాత మున్సిపల్ కార్యాలయం ప్రాంతాల్లోని శానిటేషన్ మస్టర్ పాయింట్లను కమిషనర్ గురువారం ఉదయం తనిఖీ చేశారు స్థానిక ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడుతూ క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యాచరణలో భాగంగా నెల్లూరు నగర పాలక సంస్థ ప్రణాళికాబద్ధంగా నిర్వహిస్తున్న పారిశుద్ధ్య నిర్వహణ పనులకు సహకరించాలని, డోర్ టు డోర్ చెత్త సేకరణ వాహనాలకు మాత్రమే గృహ వ్యర్థాలను అందించాలని కమిషనర్ సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేస్తే జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. తడి, పొడి చెత్తను విడివిడిగా చెత్త సేకరణ వాహనాలకు అందించాలని సూచించారు. చెత్తను రీసైక్లింగ్ ప్రక్రియ ద్వారా సేంద్రీయ ఎరువులుగా మార్చి తిరిగి ప్రకృతిలోకి తీసుకురాగలమని కమిషనర్ ప్రజలకు వివరించారు. వాహనాలకు కాకుండా బహిరంగ ప్రదేశాల్లో, డ్రైను కాలువల్లో చెత్తను వేయడం వలన దోమల వ్యాప్తి పెరిగి అనారోగ్యాలు కలుగుతాయని కమిషనర్ పేర్కొన్నారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేయరాదని అవగాహన కల్పిస్తూ సచివాలయాల పరిధిలోని ప్రతీ ఇంటికి నోటీసులు అందించాలని కార్యదర్శులను కమిషనర్ ఆదేశించారు. సంతపేట నాలుగు కాళ్ల మండపం ప్రాంతంలో కొంతమంది దుకాణ దారులు పశువులు రోడ్లపై సంచరించేలా ప్రోత్సహిస్తున్నారని, అలాంటి చర్యలు ఆపేయాలని కమిషనర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ, సూపర్వైజర్లు, శానిటేషన్ విభాగం సిబ్బంది, సచివాలయం కార్యదర్శులు పాల్గొన్నారు.

రైతు భరోసా కేంద్రాల వద్ద పశువిజ్ఞాన బడి

విశాలాంధ్ర -మనుబోలు : రాష్ట్ర ప్రభుత్వం పాడి రైతుల కొరకు ప్రతి నెల గ్రామాలలోని రైతు భరోసా కేంద్రాల వద్ద పశువిజ్ఞానబడి కార్యక్రమం నిర్వహిస్తుందని, ఈ కార్యక్రమాన్ని పాడి రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని మండల పశు సంవర్ధక శాఖ ఉపసంచాలకులు గురవారెడ్డి తెలిపారు. గురువారం ఆయన పశు వైద్య శాఖ కార్యాలయంలో మాట్లాడుతూ రానున్న వర్షాకాలంలో పశువులకు వ్యాధులు రాకుండా తగిన సలహాలు, సూచనలు గురించి సంబంధిత గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాల వద్ద తెలియజేస్తారని పాడి రైతులందరూ తగిన జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, సిబ్బంది సీనయ్య,రాహుల్, పద్మమ్మ,పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్షలో ఎమ్మెల్యే సతీమణి

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని మద్దూరుపాడు 1వ వార్డులో గురువారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో స్థానిక ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి సతీమణి రామిరెడ్డి ఆదిలక్ష్మి పాల్గొన్నారు. శిబిరానికి వచ్చిన ప్రజలను, వృద్ధులను, బాలింతలను పలకరించి వారికి అందుతున్న వైద్య సేవలను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శుభకార్యాల్లో ప్రజలతో మమేకమైన కృష్ణారెడ్డి

నూతన గృహప్రవేశ కార్యక్రమంలో కావ్య

విశాలాంధ్ర - కావలి : స్థానిక బాపూజీ నగర్ మున్సిపల్ ఫ్లాట్స్ లోని తటవర్తి రమేష్ - శిరీష దంపతుల నూతన గృహప్రవేశ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, కావ్య కృష్ణారెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దగుమాటి వెంకట కృష్ణారెడ్డి గురువారం పాల్గొన్నారు. రమేష్ దంపతుల ఆహ్వానం మేరకు నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన వారిని ఆశీర్వదించారు. స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అలాగే కావలి పట్టణంలోని బృందావనం హౌసింగ్ కాలనీ కళ్యాణ మండపంలో జరుగుతున్న వివాహ కార్యక్రమంలో పాల్గొని వరుడు చవల వెంకట సాయిరామ్ నవీన్ ను ఆశీర్వదించాడు.

యువకుడి అదృశ్యం

విశాలాంధ్ర-లింగసముద్రం : మండలం లో ని తిమ్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన విజయభాస్కర్ అనే యువకుడు కనిపించడం లేదని తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారని ఎస్ఐ. బాజీ బాబు గురువారం తెలిపారు. అక్టోబర్ 6న తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్ కు వెళ్తానని ఇంటి నుంచి బయలుదేరాడు. దసరాకు వస్తానని చెప్పి తిరిగి రాలేదు. ఫోన్ చేస్తే ఎటువంటి స్పందన లేదని ఆయన పేర్కొన్నారు.కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తామని ఆయన తెలిపారు.

ఎస్ జిఎఫ్ బాస్కెట్ బాల్ రాష్ట జట్టుకి టి ఆర్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలవిద్యార్థి

విశాలాంధ్ర -కందుకూరు రూరల్ :ఉమ్మడి ప్రకాశం జిల్లా అండర్ 19 బాస్కెట్బాల్ జట్ట, ఉమ్మడి చిత్తూరు జిల్లా మదనపల్లిలో అక్టోబర్ 28 నుండి అక్టోబర్ 30 వరకు జరిగిన 67 వ రాష్ట్ర స్థాయి బాస్కెట్బాల్ పోటీలలో పాల్గొనడం జరిగినది. ప్రకాశం జిల్లా జట్టులో టి ఆర్ ఆర్ . ప్రభుత్వ జూనియర్ కళాశాల 6 మంది విద్యార్థులు పాల్గొనడం జరిగినది. ప్రకాశం జిల్లా జట్టు క్వార్టర్ ఫైనాన్స్ లో ఓడిపోవడం జరిగినది. ఈ పోటీలలో అత్యంత ప్రతిభ కనపరిచిన లిచదలవాడ హేమంత్‌లి అండర్ 19 ఆంధ్రప్రదేశ్ ఎస్ జి ఎఫ్ రాష్ట్ర జట్టుకి ఎంపిక కాబడి పంజాబ్ రాష్ట్రంలో డిసెంబర్లో జరగబోవు 67వ రాష్ట్రస్థాయి బాస్కెట్బాల్ పోటీలలో పాల్గొనబోవుచున్నాడు. ఈ విద్యార్థికి శిక్షణ ఇచ్చిన టి ఆర్ ఆర్.ప్రభుత్వ జూనియర్ కళాశాల వ్యాయామ ఉపాధ్యాయులు తొట్టెంపూడి సుబ్బారావు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కదిరి నాగేశ్వరరావు మరియు టీచింగ్ నాన్ టీచింగ్ అధ్యాపకులు చదలవాడ హేమంత్ కు అభినందనలు తెలియజేశారు.